తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నారాయణ

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

22 ఫిబ్రవరి 2025

సంపుటి : 241

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## మాజీ సీఎం పై హైకోర్టులో పిటిషన్

- అసెంబ్లీకి రావట్లేదు అనర్హుడీ గా తేల్చాలి..

హైదరాబాద్ తరంగాలు):
మాజీ సీఎం కేసీఆర్ పై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. ఫార్మర్స్ ఫెడరేషన్ కు చెందిన విజయ్ -మిగతా 3 లో



## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

- గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీ ఇంటికీ వస్తారు
- ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,తరంగాలు):
అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు -మిగతా 3 లో



## బీజేపీ వైఫల్యం చెందిన ప్రభుత్వం..

కేంద్రంపై రాహుల్‌గాంధీ ఫైర్

న్యూఢిల్లీ,
లోక్‌సభ లో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న సర్కారు వైఫల్యం చెందిన సర్కారు అని మండిపడ్డారు. -మిగతా 3 లో

### ఏడాది కాంగ్రెస్ పాలనపై

# చర్చకు సిద్ధమా

### కేసీఆర్, మోడీ, నా పాలనపై చర్చచేద్దాం

- కేసీఆర్, కీషన్ రెడ్డిలకు సీఎం రేవంత్ బహిరంగ సవాల్
- పాలమూరు ప్రాజెక్టులను ఎండబెట్టిన ఘనత కేసీఆర్‌దే
- ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా
- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు
- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

నారాయణపేట, తరంగాలు):
పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్లు మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ -మిగతా 3 లో









## వాటాకు మించి నీటిని వినియోగించిన ఏపీ

- ఇకముందు వాడకుండా నిలువరించండి
- కృష్ణా బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ


హైదరాబాద్,
:ఇప్పటికే వాటాకు మించి నీటిని ఉపయోగించుకున్న ఆంధ్రప్రదేశ్.. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీరు తీసుకోకుండా నిలువరించాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డును తెలంగాణ ప్రభుత్వం మరోమారు కోరింది. శుక్రవారం తలపెట్టిన బోర్డు -మిగతా 3 లో

## ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీకి బి టీమ్‌లా కాంగ్రెస్



### రాహుల్‌కు గట్టిగా కౌంటర్ ఇచ్చిన మాయావతి

న్యూఢిల్లీ,తరంగాలు):
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బీఎస్పీ నేత మాయావతి గట్టి కౌంటర్ ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ వ్యవహరించిందని, దాని వల్లే ఢిల్లీలో బీజేపీ గెలిచినట్లు మాయావతి పేర్కొన్నారు. అయితే ఎన్నికల సమయంలో.. ఇండియా కూటమికి బీఎస్పీ మద్దతు ఇవ్వలేదని, ఇది నిరుత్సాహానికి గురిచేసినట్లు ఇటీవల రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బెహన్‌జీ తమతో కలిసి పనిచేస్తే, బీజేపీ నెగ్గేది -మిగతా 3 లో



## రైతులకు అందుబాటులో ఎరువులు

- యూరియా సరఫరాకు కేంద్రానికి తుమ్మల లేఖ
- అధికారులతో పరిస్థితులపై సమీక్ష

హైదరాబాద్ తరంగాలు):
రైతులకు ఎరువుల కొరత రాకుండా అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏయే ఎరువుల ఎంతెత అవసరమో స్టాక్ పెట్టుకోవాలన్నారు. అరాష్ట్రంలో ఎరువుల సరఫరా లభ్యతపై రాష్ట్రస్థాయి అధికారులతో సమిక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ సంచాలకులు మాట్లాడుతు, గత 5 -మిగతా 3 లో

### పదేళ్లపాటు తెలంగాణను

# దోచుకున్న కేసీఆర్



- తన కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నారు
- మార్పు తెస్తానని హామీలిచ్చిన రేవంత్... అమలులో విఫలం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతే విజయమన్న కీషన్ రెడ్డి



మెదక్,తరంగాలు):
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం తథ్యమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి మాత్రమే తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినా,ఆచరణలో అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి.. -మిగతా 3 లో

# ఏడాది కాంగ్రెస్ పాలనపై చర్చకు

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు..మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాద్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నె÷-టటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్



నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి

కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేస్తానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయలైనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తా. జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని అదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృక్పథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది.. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం.. మీరు వినియోగించుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యంఅందాలి. మారుమూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల లోటు రానివ్వం అని రేవంత్ అన్నారు.

# పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న కేసీఆర్

(మొదటి తరువాయి)

పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. శుక్రవారం మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఆరోపించారు. రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. మిగిలిన యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి రూ 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలపై రేవంత్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రిటైర్డ్



ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పోయి రేవంత్ వచ్చిన కూడా ప్రజల బతుకులు మారడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు

అనుగుణంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అవినీతికి పెద్దపీట వేశారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో మంచి పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంచి పాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు

(మొదటి తరువాయి)

సంవత్సరాల్లో అత్యధికంగా 2022-23 యాసంగిలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉన్నదని, దానిని ప్రామాణికంగా తీసుకొని, అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేటట్టు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి ఇప్పటిదాకా కేంద్రం నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ప్రణాళికలు ఇవ్వగా, కేవలము 6.73 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా కాబడినదని, ఇదే విషయాన్ని సీజన్ ఆరంభములో కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లగా, మన రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకొని ఎప్పటికప్పుడు సరఫరా చేసే బాధ్యత తమదని కేంద్రం నుండి భరోసా వచ్చినప్పటికి కేవలం ఫిబ్రవరి మాసములోనే 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా రావడం జరిగిందని తెలిపారు. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్1 న



ప్రారంభనిల్వలు 3.08 లక్షల మెట్రిక్ టన్నులను జాగ్రత్తగా సరఫరా చేస్తు, రాష్ట్రం మొత్తం మీద రైతుల అవసరాలకు తగ్గట్టు ఇప్పటిదాకా సరఫరా చేయడం జరిగిందని, ఇకముందు కూడా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1.30 లక్షల మెట్రిక్ టన్నులను అవసరాల మేరకు ఆయా జిల్లాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో మన రాష్ట్రానికి ఈ నెలలో రావాల్సిన యూరియాను వెంటనే ఇతర కంపెనీల ద్వారా సరఫరా చేయుటకు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ మంత్రిని లేఖ ద్వారా తిరిగి కోరడం జరిగింది. మన రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను సరఫరా చేయుటకు కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, కావున రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి అవసరం మేరకే కొనుగోలు చేయాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతులను కోరడం జరిగింది. సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు శ్రీ గోపి , కమిషనరేట్ అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం పై హైకోర్టులో పిటిషన్

(మొదటి తరువాయి)

పాల్ రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రజల పక్షాన అసెంబ్లీలో పోరాడాలని, అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే సభ్యత్వంపై వేటు వేయాలని విజయ్ పాల్ రెడ్డి కోరారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించాలని, కేసీఆర్ నియోజకవర్గంలో వేరే వాళ్లను పోటీ చేయించాలని అన్నారు. 2023 డిసెంబర్ 16న ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టారని, ఆయన ఇప్పటి వరకు అసెంబ్లీకి రాకున్నా స్పీకర్ కానీ, ఆయన కార్యాలయం కానీ ఎలాంటి ప్రొసీడింగ్స్ చేపట్టలేదని పిటిషన్ లో పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అసెంబ్లీలో వినిపించేందుకు ఎమ్మెల్యేల జీతాలు కూడా పెంచారని, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యతలను నిర్వహించలేకపోతే ఆయనను ఆ బాధ్యతల నుంచి తొలగించాలని కోర్టును కోరారు.

## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

(మొదటి తరువాయి)

తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. ఈరోజు గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## బీజేపీ వైఫల్యం చెందిన ప్రభుత్వం..

(మొదటి తరువాయి)

బీజేపీ సర్కారును గద్దె దించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని వ్యాఖ్యానించారు.తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలిస్తామని రాహుల్‌గాంధీ చెప్పారు. ప్రజా సంక్షేమమే తమకు ముఖ్యమని, ప్రజల అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పైగా ఈ ప్రభుత్వం స్కూళ్లు, కాలేజీలు, బ్యాంకులను ప్రైవేటైజ్ చేసిందని మండిపడ్డారు. కేంద్రం తీరుతో డిగ్రీకి విలువ లేకుండా పోయిందని రాహుల్‌గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం సాధించి పెట్టలేనప్పుడు ఆ డిగ్రీ ఉండి ఏం లాభమని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. దేశంలో యువతకు ఉద్యోగం రావాలన్న, పేద మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. ఇవాళ ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన.. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో మాట్లాడారు.

## ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీకి బి టీమ్‌లా కాంగ్రెస్

(మొదటి తరువాయి)

కాదన్నారు. రాహుల్ చేసిన ఆరోపణలకు ఇవాళ మాయావతి కౌంటర్ ఇచ్చారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె పోస్టు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ పనిచేసిందన్న విషయం అందరికీ తెలుసు అని, దాని వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చినట్లు ఆమె ఆ పోస్టులో పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ దారుణమైన పరిస్థితిలో ఉందని, కనీసం ఆ పార్టీ అభ్యర్థులకు చాలా చోట్ల డిపాజిట్ కూడా దక్కలేదని ఆమె తెలిపారు. ఇతరుల పట్ల వేలు పెట్టి చూపే ముందు, తన స్వంత వ్యవహారాల గురించి సమీక్ష చేసుకోవాలని కాంగ్రెస్ నేతకు మాయావతి సూచన చేశారు.ఢిల్లీలో ఏర్పడిన బీజేపీ సర్కారుకు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడం పెను సవాల్‌గా మారనున్నట్లు మాయావతి ఆరోపించారు.

## వాటాకు మించి నీటిని వినియోగించిన ఏపీ

(మొదటి తరువాయి)

ప్రత్యేక సమావేశం వాయిదా పడిన తరుణంలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, నాగార్జున సాగర్ చీఫ్ ఇంజినీర్ అజయ్ కుమార్.. జలసౌధలో కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రాహుల్ బొజ్జా.. బోర్డుకు లిఖితపూర్వకంగా లేఖ అందించారు. ఏపీ ఇప్పటికే వాటాకు మించి నీటిని వాడుకొందన్న తెలంగాణ అధికారులు.. ఇక నుంచి ఉమ్మడి జలాశయాల నుంచి ఏపీ నీటిని తీసుకోరాదని తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా నిలువరించాలని డిమాండ్ చేశారు. మే నెల వరకు తెలంగాణకు 107 టీఎంసీల నీరు ఇవ్వాలని బోర్డుకు ఇండెంట్ ఇచ్చారు. ఇవాళ జరగాల్సిన ప్రత్యేక సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ కోరినందున, ఆ రోజు సమావేశంలో చర్చించే వరకు శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా చూడాలని తెలంగాణ అధికారులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పదేపదే విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ బోర్డు తగిన విధంగా స్పందించడం లేదని తెలంగాణ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. కేంద్ర మంత్రి నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ అమలు చేయడం లేదని వ్యాఖ్యానించినట్లు సమాచారం.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు






**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్**

**-వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ లు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 21(తరంగాలు) ఖమ్మం :**

జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది,బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పత్రాల ముద్రణ,పోస్టల్ బ్యాలెట్ జారీ,పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు,వెబ్ కాస్టింగ్,డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు,పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని,పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు.పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ఈ వీడియో సమావేశంలో డిఆర్వో ఏ.పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గాదె రుక్మారెడ్డి పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం.




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21 (తరంగాలు)**

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని గాదె రుక్మారెడ్డి పాటశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాద్యాయులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు రీనాగోపీకృష్ణ, రజితామాదవ్, రజితాకృష్ణమూర్తి నిర్వహించిన ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ నుండి విడిపోయిన బంగ్లాదేశ్ లో అక్కడి మాతృభాష అయిన బెంగాలీలోనే పరిపాలన సాగాలని ఉద్యమం సాగిందన్నారు. మాతృభాషను రక్షించుకునే క్రమంలో వేలాదిమంది మరణించారని పేర్కొన్నారు. ఆ సంఘటన ఫలితంగానే 1999, ఫిబ్రవరి 21వ. తేదీని యునెస్కో అంతర్జాతీయ భాషాదినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఫలితంగా ప్రపంచంలోని ప్రతి దేశం, ప్రతి ప్రాంతం ఆయా సంస్కృతులు,సంప్రదాయాలను, పరిరక్షించుకుకోవడంతో తమ మాతృ భాష గొప్పదనాన్ని గుర్తుచేసుకుంటాయన్నారు. ప్రతి వ్యక్తి అమ్మవడిలో నేర్చుకునే అమ్మ భాషను మర్చి పోవద్దన్నారు. ఇతరభాషలు మనకు బ్రతుకినిస్తే అమ్మభాష అయిన తెలుగు మనకు జన్మనిచ్చిందనే విషయం మారువొద్దన్నారు. మాతృ భాష అంటేనే బ్రాండ్ అని ఏదేశం వెళ్లినా మనకొక చిరునామా అని అన్నారు. ఏదేమైనా మన భాషతో పాటు సంస్కృతి, ఆచార వ్యవహారాలే మన స్థాయిని, మన క్యారెక్టర్ ని నిర్దేశిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు సరోజినీ దేవి, సరస్వతి, శిరీష, మమత తో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరుదైన గుండె ఆపరేషన్ చేసిన సోమాజిగూడ యశోద హాస్పిటల్ బృందం

**-64 సంవత్సరాలు వయో వృద్ధురాలుకు పునర్జన్మ**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ జూనియర్ 21(తరంగాలు) ఖమ్మం :**

ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ ,డి ఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన బేతల సుమిత్ర వయసు 64 సంవత్సరాలు. 2/7/2023 న గుండెకు సంబంధించిన వ్యాధితో క్రిటికల్ పరిస్థితిలో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయింది.అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడమని పేర్కొన్నారు.గుండె వ్యాధుల విషయంలో ఇక నో టెన్షన్ 17 ఏండ్ల పాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుదీర్ఘ అనుభవంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య సదుపాయాలు తో గుండె జబ్బులతో బాధపడేవారు ఇక ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ,వైద్యం నిమిత్తం హైదరాబాద్,చైన్నె ,విజయవాడ,బెంగళూరు




వంటి ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదని .. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 17 ఏండ్ల పాటు హైదరాబాద్ లోని యశోదా ఆస్పత్రిలో కార్డియాలజిస్ట్ సేవలు అందిస్తూ.. ఎంతో మంది ప్రాణాలు కాపాడుతూ ముందుకెళ్తున్నాను తెలిపారు.గుండె సంబంధిత వ్యాధులను నయం చేసేందుకు అత్యాధుని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని,కరోనరీ యాంజియోగ్రామ్,యాంజియోప్లాస్టీ వంటి అదునాతన పద్దతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాంప్లెక్స్ యాంజియోప్లాస్టీలో ప్రధానంగా కాల్షియం రాయి వలె ఉన్న చోట ఆర్బిటాల్ ఎతరెక్టమీ, రోటాబ్లేషన్, ఇంట్రావెస్క్యులార్ లిత్రెప్సి వంటి పద్ధతులను అవలంభించి కాల్షియం పేరుకుపోయిన చోట చికిత్స చేయడం జరుగుతుందన్నారు.వీటితో పాటు వై జంక్షన్ యాంజియోప్లాస్టి,లెఫ్ట్ మెయిన్ యాంజియోప్లాస్టి వంటివి సైతం అందుబాటులో ఉన్నాయి.పేస్ మేకర్, ఏఐసిడి ఇంప్లాంట్స్, సిఆర్టి-డి ఇంప్లాంట్స్తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడమే కాకుండా సుదీర్ఘ అనుభవంతో వీటిని చేయడం జరుగుతుందన్నారు. రాబోవు కాలంలో ఇదే విధంగా తమ సేవలు కొనసాగుతాయని అన్నారు.ప్రభుత్వ కల్పించే హెల్త్ రియబర్స్మెంట్తో పాటు హెల్త్ ఇన్సూరెన్సు ద్వారా కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.

## గౌతమీ కాలేజీలో ఘనంగా ఫేర్వెల్ డే



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21(తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనీ గౌతమి కాలేజీలో ఘనంగా ఫేర్వెల్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు హాజరై జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ తక్కెళ్ళపల్లి సంధ్యారాణి, ప్రిన్సిపల్ డాక్టర్ ఉమ్మగానీ అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధించ వచ్చునని, ప్రతీ విద్యార్థికి ఏదో ఒక టాలెంట్ వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయనీ వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతీ విద్యార్థుల్లో ఏదో ఒకటి టాలెంట్ ఉంటుందని, ఆ టాలెంట్ నీ ఇలాంటి సమయంలో బయటికి రావడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఆటా పాటలలో పాల్గొని సందడి చేశారు.విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీరామ్, అనిత, సరిత, రఘు, రవికుమార్, సంపత్, విధ్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు.

## నెక్కొండ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా శిరీష రాము

**శిరీష కు రెండవసారి మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలిగా నియామకం**



**నెక్కొండ,ఫిబ్రవరి, 21( తరంగాలు):**

నెక్కొండ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా శిరీష రాము రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక అయింది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంలో పనిచేస్తున్న నెక్కొండకు చెందిన రమారావు శిరిష-రాము ను రెండవ సారి మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలిగా నియమిస్తూ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ నాపై నమ్మకంతో మరోసారి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులకు నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ,క్రమశిక్షణతో పనిచేస్తానని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ానెక్కొండ, ఫిబ్రవరి, 21( తరంగాలు):**

గుండ్లపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ కర్టూరి కట్టయ్య, కుమారుడు నాగరాజు హారిక వివాహం గిర్ని బావి కనిష్క ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి టిపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,పెండెం రామానంద్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్స్ తిరుపతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసుమ చెన్నకేశవులు,ఈదునూరు సాయికృష్ణ,వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి ఫిబ్రవరి 21(తరంగాలు)**

రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. శుక్రవారం దంతాలపల్లి మండలంలో సాగు లో ఉన్న మామిడి, ఆయిల్ పామ్ తోటలను సందర్శించి మేలైన యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు. ప్రస్తుతం రాబోయే వేసవి కాలంలో మామిడి తోటల లో, ఆయిల్ పామ్ తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు , వేసవి కూరగాయలు సాగు మరియు మామిడి తోటల్లో సస్య రక్షణ చర్యలు తెలియజేశారు.ఈ సందర్శనలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు.మరియన్న తో పాటు బిందు సేద్య అధికారులు కిషోర్, ప్రసాద్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

## అరవింద్ రెడ్డి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకుల నివాళి



**నెక్కొండ, ఫిబ్రవరి 21, ( తరంగాలు):**
నెక్కొండ మండల కేంద్రానికి చెందిన రావుల మధుకర్ రెడ్డి, కుమారుడు అరవింద్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి నెక్కొండ బీఆర్ఎస్ నాయకులు హాజరై చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నెక్కొండ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, వార్డ్ మెంబర్ల ఫోరం మాజీ రాష్ట్ర కార్యదర్శి తోట సాంబయ్య,మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈదునూరి యాకయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న, సీనియర్ నాయకులు కారింగుల సురేష్,గరికపాటి శ్రీనివాస్,నెక్కొండ పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు,పోరండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నామాలపాడు ఏకలవ్య పాఠశాల ఆకస్మిక తనిఖీ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21 (తరంగాలు)**
శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మండలంలోని నామాలపాడు లో ఉన్న ఏకలవ్య (ఈఏంఆర్ఎస్) పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వసతి గృహంలోని తరగతి గదులను,డైనింగ్ హాల్ను, కిచెన్ రూమ్,స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు,పిల్లలకు నాణ్యమైన భోజనాలు అందించాలని, షెడ్యూలు ప్రకారము వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని అన్నారు,వసతి గృహంలో అందుతున్న సేవలపై విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు,పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు,ఉపాధ్యాయులు, విద్యార్థుల యొక్క హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## అరవింద్ రెడ్డి చిత్రపటానికి కి నివాళులర్పించిన పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**నెక్కొండ,ఫిబ్రవరి 21, (తరంగాలు):**
నెక్కొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావుల మధుకర్ రెడ్డి కుమారుడు అరవింద్ రెడ్డి ప్రథమ వర్ధంతికి పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరు సాయికృష్ణ,కుసుమ చెన్నకేశవులు,చల్ల బాపిరెడ్డి, మెరుగు విజయ్,పోలిశెట్టి ప్రతాప్ బోడ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి





**-ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి....**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21(తరంగాలు)**
జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారీ తో కలిసి ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు,రవాణా, వైద్య ఆరోగ్యం,విద్యుత్,పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 20 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 వరకు పరిక్షలు జరుగుతాయని, జిల్లాలో 9,302 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 4,392, రెండవ సంవత్సరం విద్యార్థులు 4,910 మంది ఉన్నారన్నారు.పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు.స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి,ఇందుకోసం కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో మెడికల్ ఆఫీసర్,ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎస్పీ తిరుపతి రావు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్.డి.ఓలు కృష్ణవేణి, గణేష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. మదార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, ఆర్.టి.సి అధికారి జి. శ్రీనివాస్, విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి , మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ ఎన్. రవీందర్, పోస్టల్ అధికారి ప్రభాకర్ ఎన్.పి.డి.సి.ఎల్ అధికారులు, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రై ఫ్రూట్స్ కిరాణా షాపులో దొంగతనం



**ామహబూబాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21,(తరంగాలు):**
మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూసెంటర్ లోనీ శ్రీసాయిబాలాజీ డ్రైఫ్రూట్స్ కిరణ్ షాప్ లో దొంగలుపడ్డారు.గడ్డపారతో తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించి రూ.60 వేల విలువైన సుగంధద్రవ్యాలు, డ్రైఫ్రూట్స్, సీసీ పుటేజ్, హార్డ్ డిస్క్ లను చోరీ చేసారు.ఘటన స్థలాన్ని మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ పరిశీలించారు. బాధితులు పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

**రేవంత్ రెడ్డికి పోస్టు కార్డు ద్వారా పంపిణీ**



**చెన్నారావుపేట,ఫిబ్రవరి 21, ( తరంగాలు):**
చెన్నారావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు అందరూ కలిసి టఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి “ఉద్యమ కారుల సాక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,250 గజాల ఇంటి స్థలం, నెలకి 25000 పెన్షన్ ను వెంటనే ఏర్పాటుకు అసెంబ్లీ లో తీర్మానం చెయ్యాలని ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డ్ ద్వారా తెలియజేశారు.ఈకార్యక్రమంలో టఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు,జిల్లా ఉపాధ్యక్షులు మల్లడి వీరా రెడ్డి,డివిజన్ ఉపాధ్యక్షులు సింగారపు సునీల్ కుమార్,మండల అధ్యక్షుడు ఉప్పునూతల లింగమూర్తి,ఉపాధ్యక్షుడు ఊడుగుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి మెడీద లక్ష్మణ్, సహాయ కార్యదర్శి శీలం రాజు,నూకల ముత్తయ్య, పర్కల కొమ్రయ్య, బుర్గు సూరయ్య, కాటి రాంబాబు, పాలకుర్తి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట,ఫిబ్రవరి 21, (తరంగాలు):**
నూతన వధూవరులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆశీర్వదించారు.అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాధవత్ చందర్-మంజుల దంపతుల కుమార్తె సంజన-రాజ్ కుమార్ దంపతుల వివాహ వేడుకకు హాజరై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్,బాధవాత్ పెద్ద వీరు, బాధవత్ వీరు,లావుడ్యా వెంకన్న,బోనగిరి సారయ్య, ముత్యం,భద్రయ్య,మాలోత్ బీమా,బాధవత్ బాలు, మాలోత్ పూల్ సింగ్,ఇస్లావత్ వీరు,ఒంటరి బాబు,తేజవత్ శివ,బాధవత్ సురేష్, బాణోత్ వీరు,ఇస్లావత్ రాంచంద్రు, ఇస్లావత్ చిన్న నర్సింహ, తేజవత్ రాజు, బీమా, ఆంగోత్ రాజు, మాలోత్ సమ్మలు, రమేష్,రాజు, శివ,తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ స్కూల్ లో మాతృభాష దినోత్సవం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం రోజున మాతృభాష దినోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహం దగ్గర తెలుగు అక్షరాలతో ప్రదర్శన చేయడం జరిగినది. మరియు మాతృభాష విలువను తెలియజేస్తూ నినాదాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి,డాక్టర్ బిఎల్ నారాయణ మరియు టీచర్లు యాదగిరి, వైష్ణవి, రజిత, విజయ, మెహరాజ్, నాగలక్ష్మి, నాగరాణి,మౌనిక,లావణ్య,గౌతమి,అశ్విని, అలివేణి,వెంకటేష్. పాల్గొన్నారు.

# రైతులకు ఎంఆర్పి ధరలకే ఎరువులను విక్రయించాలి











-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వర్ధన్నపేట,21 ఫిబ్రవరి,తరంగాలు**

రైతులకు ఎంఆర్పి ధరలకే ఎరువులను విక్రయించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామం,పర్వతగిరి మండలంలోని చౌటుపల్లి లలో గల కర్షక సేవ సహకార సంఘాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.సహకార సంఘాల ఎరువులను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు మందులను, కోపరేటివ్ సొసైటీ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడే ఎరువులు కొనుగోలుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని, యూరియాను ఎక్కువగా వినియగించకుండా అవసరం మేరకే ఉపయోగించాలని సూచించారు. కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలి.నల్లబెల్లి ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేసిన కలెక్టర్ వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా కష్టంతో కాకుండా ఇష్టపడి చదవి భావి భారత పౌరులుగా ఎదగాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్,పరీక్షల ప్యాడ్ లను కలెక్టర్ అందించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

# ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**కేసముద్రం, ఫిబ్రవరి 21, (తరంగాలు)**

శుక్రవారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం,ఇనుగుర్తి మండలాలలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.మహమ్మద్ పట్నం కెజిబివి పాఠశాల,ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇనుగుర్తి లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టళ్ళ లోని నిత్యావసర సరకులను,స్టోర్ రూం ను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందజేయాలని అధికారులకు తెలిపారు.నిత్యావసర సరకుల సామాగ్రిని పంపిణీ చేసే ఏజెన్సీ వారు నాణ్యమైన వస్తువులను మాత్రమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.విద్యార్థులకు ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్నారు.విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా వచ్చే బోర్డు పరీక్షల దృష్ట్యా,విద్యార్థులందరూ 10 జిపిఏ సాధించేందుకు ఉపాధ్యాయులు సమగ్ర వ్యూహాన్ని అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.తరచుగా ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని,ఒక్కొక్క విద్యార్థి పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశీలించి,చుట్టూ పరిసరాల పరిశుభ్రత



మెరుగుదల కోసం పలు సూచనలు చేశారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

నుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్యసేవల ను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు.ప్రాథమిక పరీక్ష,ల్యాబ్ ను పరిశీలించారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు.ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలని అన్నారు.సిబ్బంది గైర్హాజరు కాకుండా ఉండాలని ఆదేశించారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సందర్భంగా హెచ్చరించారు.ఈ తనిఖీలో స్థానిక మండలాల తహసిల్దార్ దామోదర్, పాఠశాల ప్రిన్సిపాల్ సోమలక్ష్మి, జయశ్రీ,మెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సుందర్ రాజ్ యాదవ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి





**మిర్యాలగూడ ఆర్సీ,21ఫిబ్రవరి, తరంగాలు:**

సుందర్ రాజ్ యాదవ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీసీ సంఘం నాయకులు, యాదవ సంఘం కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్ అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గం లో వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, కొండ్రపోల్,దామరచర్ల, వాడపల్లి, వీర్లపాలెం, అడవిదేవులపల్లి, దిలావర్పూర్, కల్లేపల్లి, టి డబ్ల్యూ ఆర్ ఐ ఎస్, ప్రభుత్వ హైస్కూల్, టీచర్లను కోరారు .ఈ కార్యక్రమంలో, బీసీ సంఘం నాయకులు, యాదవ సంఘం కార్యదర్శి,చేగొండి మురళీ యాదవ్,బీసీ సంఘం యువజన సంఘం కార్యదర్శి, కె సురేష్ యాదవ్,బీసీ నాయకులు నాగేందర్,సాగర్, యాదవ సంఘం నాయకులు, గంగుల బంగారు యాదవ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# అన్న ప్రసన్న వేడుకలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21 (తరంగాలు)**

మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన లేతకుల గోపీ - సరిత, కుమారుడు చి.జయ ఆదిత్య అన్నప్రసన్న వేడుకకు ఓం ఫంక్షన్ హాల్ కొరవిలో హాజరై చిన్నారుని ఆశీర్వదించిన మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్,భారాస నాయకులు నాయిని రంజిత్ రెడ్డి, నీలం దుర్గేష్ ముదిరాజ్, నునవత్ అశోక్ నాయక్,తప్పెట్ల వెంకన్న,శ్రీనివాస్,కత్తుల ఎలేందర్,బొబ్బ వెంకటరెడ్డి,గుగులోత్ రాంచంద్రు నాయక్, మారగని సురేష్, రేసు వీరన్న తదితరులు.

# మానవ హక్కులపై అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన ఎస్సై రజనీకర్ రెడ్డి




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శుక్రవారం రోజు ఆలేరు ఎస్సై రజనీకర్ రెడ్డి మానవ అక్రమ రవాణాపై ఆలేరు పోలీస్ స్టేషన్లో మానవ హక్కుల రవాణా పోస్టర్ ఆవిష్కరించినారు. బాల కార్మికులను పనిలోకి వెళ్ళనీయకుండా వారిని. చదువుకునేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉండాలని.బడిలోకి పంపియాలని, వ్యవసాయ పనులకు, ఇంటి నిర్మాణ పనులకు, తాపీ పనులకు, కూలి పనులకు వెళ్ళనివ్వకుండా బడిలో చేర్పించాలని అన్నారు. పనికి గుమస్తాలుగా పనికి పంపకూడదు చదువుకునేందుకు వారు కృషి చేయాలని ఎవరైతే తల్లిదండ్రులు పనిలోకి పంపిస్తారో బాల కార్మికుల చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. పని ఛేపించుకునే యజమానిపై ,వారి తల్లిదండ్రులపై చర్య తీసుకుంటామని అన్నారు. బాల కార్మికులకు మా సహకారం కూడా ఉంటదని అన్నారు. బాల కార్మికుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై లోక్కుంట్ల అంజయ్య, హెడ్కానిస్టేబుల్ దూసరి సత్యనారాయణ గౌడ్,మహిళ కానిస్టేబుల్ మల్లిక,మానవ అక్రమ రవాణా సొసైటీ వాలంటీర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపుకొరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రచారం





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):** తెలంగాణ ఉపాధ్యా సంఘం ఆధ్వర్యంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భువనగిరికి విచ్చేసిన కేంద్ర మంత్రి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డికి బిజెపి మాజీ మండలాధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు దొంతు భరత్ శాలువాతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా యాదగిరిగుట్ట బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గజం సంతోష్, మండల ఉపాధ్యక్షులు పోశెట్టి సుర్వి శ్రీనివాస్, దశరథ, తదితరులు బిజెపి సీనియర్ నాయకులు దాసరి మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లుని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## ఆత్మకూరు(ఎం)తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెసు కార్యకర్తలు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామం యొక్క తాజా మాజీ సర్పంచ్, యంగ్ అండ్ డైనమిక్ లీడర్, ఎల్లప్పుడూ గ్రామ అభివృద్ధే తన ధ్యేయంగా పనిచేసే వ్యక్తి, ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడే మనస్తత్వం కలిగిన నాయకులు జన్నాయికోడె నగేష్ – స్వప్న దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు. వారు మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మీరు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని నగేష్–స్వప్న దంపతులకు తెలిపారు.

## ఆత్మకూరు(ఎం)ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సం నిర్వహించినారు . స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ హోదాలలో శుక్రవారం రోజు ఆయాపాత్రలలో లీనమైనారు. ముఖ్యమంత్రిగా గుమ్మడి ప్రణీత్ రెడ్డి, కలెక్టర్ గా ఆకునూరి సౌమ్య, ఎమ్మెల్యేగా గుమ్మడి దినేష్ రెడ్డి, ఎంపీపీగా రాచమల్ల భార్గవి, డిఈఓగా చెరుపల్లి కిరణ్,ఎంఇఓగా కుంచెం బిట్టు, డాక్టర్ గా చేరుపల్లి కీర్తన, పోలీసు అధికారిగా ఎలగందుల ధనలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా బుషిపాక యశ్వంత్ మరియు ఉపాధ్యాయులుగా పూజిత, ఆహ్నా, రేవతి, అర్చన, సిరి, విక్రమ్, స్రవంతి, మహేష్, రాజన్న వీరు వివిధ హోదాలలో ఒక్క రోజు పనిచేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాందాయకర్ రెడ్డి, ఉపాధ్యాయులు చిన్నం చిత్తరంజన్, శ్రీనివాస్, లలిత, సంతోష పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో హార్ట్ ఫుల్ నెస్ ఉచిత ధ్యాన శిక్షణ

**–ధ్యానోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):** నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ధ్యాన సాధన అలవర్చుకోవాలని, ధ్యానం ఒక దివ్యమైన సాధనమని, ఆరోగ్యానికి అది ఒక గొప్ప వరమని హార్ట్ ఫుల్ నెస్ సంస్థ సభ్యులు ధ్యాన గురువు చేపూరి నరసింహ చారి అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే లక్ష్యంగా అందరికీ ధ్యానము వలన కలిగే భౌతిక ఆధ్యాత్మిక ప్రయోజనాలు లక్ష్యంగా హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22, 23, తేదీలలో ఉదయము 7:30 నుండి 8:30 వరకు సాయంత్రం 5:30 నుండి 6:30 వరకు రోజుల ఉచిత ధ్యాన శిక్షణ ఆలేరు పట్టణంలో నిర్వహించే ధ్యానోత్సవాన్ని సందర్భంగా శ్రీరామచంద్ర మిషన్ కరపత్రాలను జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు లోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో నిర్వహించే ఉచిత ధ్యాన సాధనకు 15 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని అన్నారు. పోటీ ప్రపంచంలో కాలంతో పరిగెత్తుతున్న సమాజంలో తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా మానసిక ప్రశాంతత కరువై ఎన్నో రుగ్మతలకు గురైతున్నారని ధ్యానము ఒక అద్భుత సాధనమని ఇది ఆరోగ్యానికి ఒక దివ్య ఔషధంగా పనిచేస్తుందని అన్నారు. ప్రపంచంలో గొప్ప వ్యక్తులుగా ఎదిగిన వారంతా ధ్యాన మార్గంలో అలవర్చుకొని జీవితాన్ని సాఫల్యం చేసుకున్న వారేనని అన్నారు. మానసిక నిశ్చలత, ప్రశాంతత, మానసిక ఒత్తిడి, అసహనం, అసంతృప్తి, భయం, ఆందోళన, నుండి ఉపశమనం కలిగి మెరుగైన ఆరోగ్యాన్ని సాధించవచ్చునని అన్నారు. ఆర్ట్ ఆఫ్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సమర్పించు ఉచిత ధ్యాన శిక్షణతో ప్రాణహుతి ప్రసారంతో కూడిన ధ్యాన సాధన శిక్షణ పొందిన పిదప మీ ఇంటిలోనే కూర్చొని ధ్యానం చేసుకోవచ్చుని, దీంతో వ్యక్తిగత ప్రతిభ సామర్థ్యాలను వృద్ధి చెందుతాయని ఉచిత ధ్యాన శిక్షణకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వనమాలి, రామకృష్ణ, నాగా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు






**–బ్యాలెట్ బాక్సుల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

**–కలెక్టర్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21 (తరంగాలు)** శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు మెదక్– నిజామాబాద్– ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం మరియు వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో, నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,రెవెన్యు అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలిసి సమీకృత జిల్లా సముదాయాల కార్యాలయం వీ.సీ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు కీలక సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులతో మాట్లాడుతూ, ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. షామియానాలు, తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ ఏర్పాట్లపై చేపట్టిన చర్యల గురించి రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ రిసెప్షన్ సెంటర్ కు తరలించాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలు దెబ్బతినకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఓటింగ్ పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేవిధంగా విధులు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ జరపాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగే ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓలు కృష్ణవేణి, గణేష్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గణపురం ఎస్సై రేఖ అశోక్



**గణపురం,ఫిబ్రవరి 21 తరంగాలు:** కర్కపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి (27 సంవత్సరాలు) అనే యువకుడు తన మిత్రుడితో కలిసి గణపురానికి పని నిమిత్తం బైక్ పై వస్తుండగా గాంధీనగర్ వద్ద ఎదురుగా వస్తున్న మరో బైక్ ను తప్పించబోయి కిందపడి తలకు బలమైన గాయం కావడం జరిగింది. చెవి నుండి రక్తం కారుతూ రోడ్డుపై పడి ఉండగా అదే సమయంలో గణపురం ఎస్ ఐ రేఖ అశోక్ గారు డ్యూటీలో అటు వైపు వెళ్తుండగా ప్రమాదాన్ని చూసి బాధితున్ని హుటాహుటిన తన యొక్క పోలీస్ వాహనంలో తన సిబ్బందితో కలిసి భూపాలపల్లి ఏరియా హాస్పిటల్ కి పది నిమిషాల్లో చేర్పించడం జరిగింది. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కృష్ణారెడ్డిని వరంగల్ హాస్పిటల్ కి కుటుంబ సభ్యులు తరలించారు ఇప్పుడు కృష్ణారెడ్డి యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు బాధితున్ని సకాలంలో హాస్పిటల్ కి తరలించడంలో సహాయపడిన గణపురం ఎస్ఐ అశోక్ గారికి, కానిస్టేబుల్ రాజు మరియు చాకచక్యంగా వ్యవహరించిన డ్రైవర్ రాములుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కోటగుళ్ళు శివ కళ్యాణ మహొత్సవానికి కలెక్టర్,ఎస్పీలకు ఆహ్వానం





**గణపురం ఫిబ్రవరి 21, (తరంగాలు):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహొత్సవానికి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ కు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ను క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, భూపాలపల్లి చిట్యాల సీఐ లు దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, దగ్గు మల్లేష్ లను శు




క్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలతో సత్కరించి ఆలయ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు ఆలయ పోషకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ కొటగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గుండాల తహసీల్దార్ కార్యాలయం ధరణి ఆపరేటర్ సస్పెండ్

**-ఎం ఆర్ ఓ పై చర్యలు**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరియు గ్రామం పరిధిలోని సర్వే నెంబర్. 177/1 & 177/2 లో విస్తీర్ణం ఎకరాలు: 09.17 గుంటల భూమి ఒరిజినల్ పట్టదారుడైన కీ. శే. యూసుపుద్దీన్ తండ్రి వలీ మహ్మద్ పేరున ఉన్న భూమిని వారసులకు తెలియకుండా నల్లగొండ నివాసి అయిన సయ్యద్ ఇబ్రాహీం అనే వ్యక్తి ఆధార్ కార్డులో పేరు, తండ్రి పేరు మార్ఫింగ్ చేసుకొని గుండాల గ్రామస్తులయిన (1) మాదరబోయిన నర్సింహ తండ్రి రాంమల్లు (2) మంద మహేశ్వరి భర్త నరసింహల పేర అక్రమంగా అమ్మకం చేసుకున్నట్టు వచ్చిన ఆరోపణలపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఈ క్రింది చర్యలు



గైకొన్నారు.(1) సంబందిత వ్యక్తులయిన సయ్యద్ ఇబ్రాహీం మరియు (1)మాదరబోయిన నర్సింహ తండ్రి రాంమల్లు (2) మంది మహేశ్వరి భర్త నరసింహలపై క్రిమినల్ చర్యలు గైకొనుటకు ఆదేశించినారు.(2) ఇట్టి విషయములో భాద్యులైన గుండాల తహశీల్దారు కార్యాలయ ధరణి ఆపరేటరు ఎన్ రాజును ఆపరేటరు విధుల నుండి తొలగించడం జరిగినది.(3)ఒరిజినల్ పట్టాదారు అయిన యూసుపుద్దీన్ పేరును యదాతథంగా ధరణిలో చేర్చినారు.(4) భాద్యులైన ఇతర అధికారులపై చర్యలకు ఆదేశాలు ఇచ్చినారు.(5)సంఘటనలో పూర్తి స్థాయి విచారణ చేసి నివేదిక ఇవ్వవలసినదిగా భువనగిరి రాజస్వ మండలాధికారికి ఆదేశాలు ఇవ్వడం జరిగినదని కలెక్టర్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ

**-పెనుబల్లి మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ పర్యటన**

**-ఈ- పాస్ ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ జనవరి 21(తరంగాలు)**

ఖమ్మం పెనుబల్లి:స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు.మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి యూరియా స్టాక్ పరిశీలించారు.ఈ- పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని అన్నారు.ప్రతి మండలంలో యూరియా స్టాక్ ను రైతులకు అందుబాటులో పెట్టామని,ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.ఎడ్ల బంజార గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ రైతులతో



ముచ్చటించారు.రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు,వస్తున్న దిగుబడి,మద్దతు ధర,సన్న వడ్లకు బోనస్ వివరాలు అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఆయిల్ పామ్,ఇతర హార్టికల్చర్ పంటలతో రైతులకు వచ్చే అదనపు లాభాలను రైతులకు వివరించారు. అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం అందిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను పరిశీలించారు.సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడంలో గల లాభాలను అదనపు కలెక్టర్ బాలికలకు వివరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషు భాష మోజులో పడి మాతృభాషను మరవద్దు

**-గౌరవ సలహాదారులు పి.పుష్పలత తెలుగు అధ్యాపకులు ఝాన్సీ మహేశ్వరి**

**-స్టార్ చిల్డ్రన్ స్కూల్ లో ఘనంగా మాతృభాషా దినోత్సవం వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 21(తరంగాలు):** ఇంగ్లీషు భాష మోజులో పడి మాతృభాషను మరువకూడదని గౌరవ సలహాదారులు పి.పుష్పలత తెలుగు అధ్యాపకులు ఝాన్సీ మహేశ్వరిలు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల గౌరవ సలహాదారులు పి.పుష్పలత తెలుగు అధ్యాపకులు ఝాన్సీ మహేశ్వరిలు మాట్లాడుతూ కమ్మనైన అమ్మ భాషే



మాతృ భాష అని అమ్మ భాషలోని మాధుర్యాన్ని మరి ఏ ఇతర భాషలలో పొందలేమని అమ్మను అమ్మ భాషను అందరూ కాపాడుకోవాలని వివరించారు. భూమిపై ఉన్న సమస్త జీవరాసులలో ఒక్క మానవుడు మాత్రమే తన హవ భావాలను మాటల రూపంలో వ్యక్తీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇతర భాషలను నేర్చుకోవడం తప్పుకాదని వాటి ప్రభావం మాతృభాష పై పడకుండా చూసు కోవటం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తెలుగు అధ్యాపకులను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జి.భాస్కరరావు ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకులు రమాదేవి, స్వరూప రాణి, గీత, ప్రశాంతి, స్వాతి, శ్వేత, లక్ష్మి, సుల్తానా విద్యార్థులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థన

**-అభ్యర్థించిన బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్**

**-మండలానికి తొలిసారిగా విచ్చేసినందున సన్మానించిన బిజెపి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా వారికి స్వాగతం పలికిన బిజెపి మండల శాఖ.బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించిన బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్. జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని పల్లెర్ల,కూరెళ్ళ, ఆత్మకూరు(ఎం)జిల్లా పరిషత్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాలా కుమారుస్వామి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్తనారాయణ, బీజేపీ నాయకులు తడిసిన మల్లారెడ్డి, లోడి వెంకటయ్య, పైళ్ళ ప్రశాంత్, రాకటి మచ్చగిరి, యాస వెంకట్ రెడ్డి, యాస శ్రీనువాసు రెడ్డి, పరకాల రాంబాబు గౌడ్, మేడిసాగర్, బూడిద నరసింహ, గజ్జల మధు, ఆకుల సత్యనారాయణ, గణేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో తాగునీటి సమస్యపై సమీక్ష సమావేశం





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీటికి కోరతలేకుండా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తాగునీటి సమస్యపై తక్షణమే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జరుపుల రాములు నాయక్ , ఇంచార్జ్ ఎంపిఓ ఎల్మీనేటి లోకేశ్వర్ రెడ్డి , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మేహర్ సాయి పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్ ని కలిసిన మంద కృష్ణ మాదిగ



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):** హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఐపీఎస్ ని బంజారా హిల్స్ లోని వారి కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ అధినేత,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ శుక్రవారం రోజున గౌరవ పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ అంశాల మీద సీపీతో చర్చించిన మంద కృష్ణ మాదిగ. ఈకార్యక్రమంలో ఎంజెఎఫ్ జాతీయ ఇంచార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ పాల్గొన్నారు.

## తల్లాడ మండలం రంగం బంజర గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 21(తరంగాలు) ఖమ్మం :**
ఖమ్మం జిల్లా కల్లూరు మండలం రంగం బంజర గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టీవీఎస్ పై వెళ్తున్న బొగ్గుల వెంకటరెడ్డి అనే వ్యక్తిని లారీ ఢీకొని దాదాపు 100 మీటర్లు ఈడ్చుకెళ్లింది.యాక్సిడెంట్లో ద్విచక్ర వాహనం నడుపుతున్న బొగ్గుల వెంకటరెడ్డి రెండు ముక్కలుగా విడిపోయి అక్కడి కక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి విషయంలో ముస్లింలను బదనం చేయడం బండి సంజయ్ కు తగదు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21 (తరంగాలు)**
మహబూబాబాద్ పట్టణంలోని ఈద్గా బజార్లో జరిగిన (ముస్లిం జేఏసీ) సమావేశంలో ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ,ఈమధ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిపిన కులగణన సర్వేలో పదిన్నర శాతం ముస్లిం, 42% బీసీలు ఉన్నట్టు రిపోర్టులు వచ్చాయి. అప్పటినుండి ముస్లింలను టార్గెట్ చేస్తూ వస్తున్న బండి సంజయ్ బీసీల నుండి ముస్లింలను తొలగించాలంటూ లేని పక్షంలో పార్లమెంటులో బీసీ బిల్లు పాస్ కాదంటూ అబద్ధాలాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. ముస్లిం- బీసీల మధ్య చిచ్చు పెట్టె ప్రయత్నం చేస్తున్నాడు.50 శాతం రిజర్వేషన్లు దాటకూడదని నిబంధనలు ఉన్నప్పుడు కేవలం బీసీలకు 42% రిజర్వేషన్లకు కేంద్రం ఏ విధంగా అనుమతిస్తుంది ?ఇవ్వదు.అలా ఇవ్వని పక్షంలో ఆ నేపం ముస్లింలపై నెట్టి తాను రాజకీయ లాభం పొందాలని ప్రతి రోజు ముస్లింలపై తప్పుడు ప్రచారం చేస్తున బండి సంజయ్ ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవాలి.ముస్లింల జీవితాలు ఎస్సీ, ఎస్టీల కంటే అధమస్థాయిలో ఉన్నాయని గతంలో సచార్ కమిటీ లాంటి చాలా కమిటీలు నివేదికలు ఇచ్చి ఉన్నాయి.ఇప్పటికీ ముస్లిం జీవితాలలో ఎలాంటి మార్పులు లేవు. అయినప్పటికీ, ప్రతిరోజు బీసీల హక్కులను ముస్లింల లాక్కుంటున్నారంటూ బండి సంజయ్ స్టేట్మెంట్ ఇవ్వడం మానుకోవాలి.ఈ కార్యక్రమంలో అహ్మద్ ఖాన్, సలీం పాషా,అజీజ్, ఫిరోజ్ ఖాన్, బాబూలాల్, సఫర్, మహ్మద్ అంతర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ నేర్పే విధంగా రంజాన్ ఉపవాసాలు

**జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 21(తరంగాలు):**
రంజాన్ ఉపవాసాలు వల్ల సహనం సదాచారం సానుభూతి అలవర్చుకునే శిక్షణ నేర్పుతుందని జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ 12వ వార్డులోని మస్జీద్ ఏ ఆలిలో ఆయన ప్రసంగించారు. హృదయ ప్రక్షాళన చేసి మంచి మానవతా విలువలు పెంచి సమాజంలో సోదర భావం పెంచడానికి ప్రతి సంవత్సరం నెల రోజులు రంజాన్ ఉపవాస దీక్ష తప్పని సరి చేయబడ్డాయని అన్నారు. సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని మానవులంతా ఆదాం హవ్వాల సంతానం అని పరస్పరం సోదరులని బోధించే ఖురాన్ అవతరించిన నెల రంజాన్ అని పేర్కొన్నారు. రంజాన్ ఉపవాసాలు దైవభీతిని ఎన్ని కష్టాలు బాధలు వచ్చిన ఓర్చుకునే సహనం గుణాన్ని ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని పేదవారికి సహాయం చేసే దానా గుణాన్ని అలవర్చుకునే శిక్షణ కోసం అని అన్నారు.ఉపవాసాలు పాటిస్తూ అబద్ధాలు ఆడటం సాటి మానవులను మోసం చేయడం అధర్మ పనులు చేస్తే అలాంటి వారి ఉపవాసాలు అల్లాహ్ వద్ద ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని ప్రవక్త ముహమ్మద్ తెలిపారని పేర్కొన్నారు. ఈ నెల రోజులు సకల చెడులకు దూరంగా ఉంటూ రాత్రులు ఖురాన్ పారాయణం చేస్తూ ఖురాన్ బోధనలకు అనుగుణంగా జీవించాలని కోరారు. ఈ సందర్భంగా భారత దేశంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో శాంతి సామరస్యాలతో జీవించాలని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షుడు జైనులాబుద్దీన్ బాబా భాయ్, మస్తాన్, జావిద్, అఫ్జల్, కలీం తదితరులు పాల్గొన్నారు.

## అడవిదేవులపల్లి రైతు వేదికలో రైతు భరోసా ఫిర్యాదుల కేంద్రం నిర్వహణ




**అడవిదేవులపల్లి,21ఫిబ్రవరి,తరంగాలు:**
అడవిదేవులపల్లి రైతు వేదిక నందు మండల వ్యవసాయ అధికారి జి సరిత రైతు భరోసా ఫిర్యాదుల కేంద్రం ను నిర్వహించారు.రైతు భరోసా పథకం నందు రైతులకు నగదు వారి యొక్క ఖాతాలలో జమ చేయబడతాయని తెలియజేసారు.రైతు భరోసా పై ఏమైనా సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నచో ఏఈఓ లను గాని,మండల వ్యవసాయ అధికారిని గాని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రావుల నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవాలి

**-విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్**

**-నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబుకి వినతి పత్రం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 21(తరంగాలు):**
దేశవ్యాప్తంగా ఎస్సీ ప్రజల మానప్రాణాలను కాపాడాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ శుక్రవారం హైదరాబాదులోని నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ జి.సునీల్ కుమార్ బాబుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట శివ శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎస్సీ ప్రజలపై జరుగుతున్న దాడులు బాధాకరమని అక్రమ కేసులను పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలపై అనేక అఘాత్యాలు అక్రమంగా దాడులు అన్యాయంగా యువతపై అక్రమ కేసులు ఎస్సీ మహిళల భూములను ఎమ్మెల్యేల అండదండలతో అక్రమంగా ఆక్రమించుకొని అన్యాయంగా రాత్రికి రాత్రి కలెక్టర్ కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా షెడ్డు నిర్మించారని ఆ షెడ్డు ని కూల్చివేయాలని నేషనల్ ఎస్సీ కమిషన్ ఫిర్యాదులను కూడా సమగ్రంగా పట్టించుకోవడంలేదని నేషనల్ ఎస్సీ కమిషన్ కి తప్పుడు రిపోర్టులు అందిస్తున్నారని వెంటనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ ఆధ్వర్యంలో నేషనల్ ఎస్సీ కమిషన్లు అందిన ఫిర్యాదులపై హియరింగ్ డేట్ నిర్వహించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలపై సమగ్రమైన లోతైన విచారణ నిర్వహించి ఎస్సీ ఎస్టీ ప్రజల మన ప్రాణాలను కాపాడాలని విద్యార్థినిల మేజర్ వయసు 21 సంవత్సరాలకు పెంచాలని ఆ విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పార్లమెంట్లో చట్టం తీసుకురావాలని నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వివరించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఆడపిల్లలను వారి ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని హాస్టల్ పిల్లలను మైనర్ పిల్లలను హాస్టల్లో అనుమతులు లేకుండా తల్లితండ్రుల ప్రమేయం లేకుండా తల్లితండ్రుల అనుమతులు లేకుండా విద్యార్థినిలను చుట్టాల పేరుతో ఇంటి పక్కన మహిళల హాస్టల్లోకి అక్రమంగా ప్రవేశించి ఔటింగ్ పేరుతో బయటకు తీసుకువెళ్లి బయటకు వెళ్ళిన తర్వాత కిడ్నాప్ చేసి తీసుకెళ్తున్నారని అలా వెళ్లిన మహిళలు ఇంతవరకు దొరకడం లేదని అన్నారు. సుమారు 13 నుంచి 20 రోజులు అయినప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు కస్తూరిబా బాలిక పాఠశాలల నుంచి అదృశ్యమైన చుట్టాల పేరుతో ఔటింగ్ కి తీసుకెళ్లిన విద్యార్థిని ఇప్పటికీ పోలీసులు ఆచూకీ కనిపెట్టలేకపోయారని నేషనల్ ఎస్సీ కమిషన్ కి ఫిర్యాదు అందగానే నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ మెంబర్ ముఖ్యంగా డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు వెంటనే స్పందించి ఇద్దరు రాష్ట్రాల డీజీపీ లను అలర్ట్ చేసి ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీని కూడా అలర్ట్ చేసి వారికి వెంటనే అరెస్టు చేయాలని అరెస్టు వారెంట్లు కూడా జారీ చేయడం జరిగిందని తెలిపారు. రిపోర్టును అడుగుతున్న నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ జి సునీల్ కుమార్ బాబుకి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్పిఐ అత్తవాళ్లే పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో ఇదే పట్టుదలతో నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్లు డైరెక్టర్లు చైర్మన్ పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయాలని అలా పనిచేస్తున్న డాక్టర్ సునీల్ కుమార్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతున్నట్లు కోటా శివశంకర్ పేర్కొన్నారు.

# కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం







**-ఖనిజాలలో భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం**

**-ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం**

**-జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 21(తరంగాలు):**
బ్యాటరీ వాహనాలు సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం కోబాల్ట్ నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత "నెట్ జీరో " దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల)ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన అన్వేషణ ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం విద్యుత్ వాహనాలు రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారు 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి జనవరి మొదటి వారంలో ఐఐటీ హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్ ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్ జీ.ఎం కో-ఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీఎంలు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పొరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు క్రాప్ లోన్ పెండింగ్ లేకుండా చూడాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్,ఫిబ్రవరి 21,తరంగాలు**
రైతులకు క్రాప్ లోను పెండింగ్ లేకుండా చూడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం ఆర్ఓఎఫ్ ఆర్ పట్టా భూములకి క్రాఫ్ట్ లోన్ పై బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి టి డబ్ల్యూ ఓ, సౌజన్య, లీడ్ బ్యాంకు అధికారి రాజు పాల్గొని జిల్లాలో ఆర్ఓఎఫ్ పట్టాలు కలిగిన రైతుకు క్రాఫ్ లోను మంజూరీలో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి జిల్లా కలెక్టర్ శుక్రవారం బ్యాంకర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేశారు.
ఈ మీటింగ్ లో బ్యాంక్ అధికారుల రూల్స్ అనుసరించి వారికి నివేదికలు సమర్పించాలని డిటిడిఓను ఆదేశిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి క్రాప్ లోను అందించేందుకు ప్రణాళికలు తయారుచేసి బ్యాంకర్స్ కు పంపించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు

# కులగణనలో మున్నూరుకాపులను తక్కువగా చూపి కుట్ర చేశారు

**-మున్నూరుకాపు సంఘం భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు సంపత్ పటేల్**



**గణపురం ఫిబ్రవరి 21(తరంగాలు):** తెలంగాణలో మున్నూరుకాపుల జనాభా 28 లక్షలు ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిపించిన కుల గణన సర్వేలో మున్నూరుకాపులు కేవలం 15 లక్షల మంది మాత్రమే ఉన్నట్లు చూపి కుట్ర చేశారని మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల సంపత్ పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో లెక్క తేలిన ప్రకారంగా మిగతా 13 లక్షల మంది మున్నూరు కాపుల లెక్క ఎక్కడికి పోయిందని పెండ్యాల సంపత్ పటేల్ ప్రశ్నించారు. మున్నూరుకాపు ముద్దుబిడ్డలు ముందుండి వరంగల్లో బీసీ రాజకీయ యుద్ధభేరీ సభ విజయవంతం చేసినప్పటి నుంచీ తమ పీఠాలు కదులుతాయని అగ్రకుల నాయకులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిద్ర పట్టడం లేదని పెండ్యాల సంపత్ పటేల్ అన్నారు. అందుకే బీసీ కులాల్లో చిచ్చుపెట్టేందుకు, రాజకీయంగా, ఆర్థికంగా చైతన్యవంతంగా ఉన్న మున్నూరుకాపుల జనాభాను తగ్గించారని అన్నారు. వాస్తవ లెక్కలు చూపిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఆ తర్వాత ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లలో ఎక్కువ సీట్లు ఇవ్వాల్సి వస్తుందని మున్నూరుకాపులను లెక్కల్లో తగ్గించి చూపి, బతికుండగానే చంపేశారని, దీంతో విద్య,ఉద్యోగాల్లో కూడా అవకాశాలు తగ్గుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా 58శాతం ఉండాల్సిన అన్ని బీసీ కులాల జనాభాను కూడా 45శాతానికి తగ్గించి చూపి 40 లక్షల మంది బీసీ జనాభాను గల్లంతు చేశారని అన్నారు. 10శాతం ఈ.డబ్ల్యు.ఎస్ రిజర్వేషన్ల కోసమే ఓసీ జనాభా పెరిగినట్లు దొంగ జనాభా గణన చేయించారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయంగా అడ్డువచ్చేది మున్నూరుకాపు నాయకులే కాబట్టి మన జనాభాను తగ్గించి చూపారన్నారు. చట్ట సభల్లో ఉన్న బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులంతా ఈ తప్పుడు కులగణనకు తలూపకుండా, వ్యతిరేకించాలని మళ్లీ కుల గణన చేయాలని పెండ్యాల సంపత్ పటేల్ డిమాండ్ చేశారు. చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీ కులాలకు జనాభా దామాషా ప్రకారం రావలసిన అవకాశాల కోసం మరో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మున్నూరుకాపు సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల సంపత్ పటేల్ జంగిలి శ్రీనివాసరావు పటేల్ గండు రమేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ ట్రోఫీ 17 వ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**-ప్రారంభించిన ఇ.ఎన్.టీ.వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 21(తరంగాలు) ఖమ్మం :** నేటి యువత క్రికెట్ క్రీడలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం కృషి చేసినపుడే మీయొక్క గ్రామం కూడా గుర్తింపు వస్తుందని తద్వారా క్రీడలకు ప్రాధాన్యత పెడుతుందని ప్రముఖ చెవి,ముక్కు, గొంతు,వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ మెమోరియల్ టోర్ణమెంట్ 17 వ ట్రోఫీ పేరుతో కొనసాగుతున్న సీనియర్ క్రికెట్ క్రీడాకారుల మ్యాచ్ ను ప్రారంభించి మాట్లాడారు .ప్రస్తుత గ్రామీణ క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దబడాలని ఆకాంక్షించారు..భవిష్యత్ లో మన దేశం తరపున కూడా ఆడే విధంగా యువత కృషి చేయాలని అభిలాషించారు.ఈసందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...తాము చదువుకునే రోజుల్లో నుంచి నేటి వరకు తాము కూడా క్రీడా ప్రేమికులమేనని, యువత క్రికెట్,ఇతర జాతీయ స్తాయి క్రీడలలో చురుకుగా పాల్గొంటేనే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చు అని ఉద్ఘాటించారు.క్రీడాస్ఫూర్తితో ఆడుతూ... పలువురికి ఆదర్శంగా నిలువాలని కోరారు. ఖమ్మం అర్బన్,తల్లాడ,నేలకొండ పల్లి,కొత్తగూడెం రూరల్, మ్యాచ్ లను ప్రారంభించారు. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా ,సీనియర్ క్రీడాకారిణి అంజలిలు ,పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు బాబురావు జ్ఞాపకార్థంగా రూలింగ్ ట్రోఫీని అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు .తెలంగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్, ను ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈకార్యక్రమంలో సిద్దు, నాగేశ్వరరావు జావేదు ఇబ్రహీం, వెంకటేష్,యువ అంపైర్లు తదితరులు పాల్గొన్నారు.క్రీడా పోటీల వివరాలు కల్లూరు, నేలకొండపల్లి, మణుగూరు, ఖమ్మం అర్బన్ జట్లు ఫైనల్ కు చేరాయి.

# మార్కెట్ మాయాజాలంలో దివాళ తీస్తున్న రైతులు

**-మార్కెట్ మాయాజాలంలో దివాళ తీస్తున్న రైతులు**

**-మిర్చి కొనుగోలలో నాణ్యత ప్రమాణాల కోలమానం లేకపోవడం అన్యాయం**

**-ఖమ్మం,కేసముద్రం వ్యవసాయ మార్కెట్లను సందర్శించి పరిశీలించిన ఏఐకేఎఫ్,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర బృందం**





**కేసముద్రం, ఫిబ్రవరి 21, (తరంగాలు)** రైతులు ఆరుగాలంకస్తించి పండించిన పంటలను మార్కెట్ మాయాజాలంలో సరైన గిట్టుబాటు ధర రాక దోపిడికి గురవుతూ దివాలా తీస్తున్నారని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్,ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు.అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్),తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఖమ్మం కేసముద్రం వ్యవసాయ మార్కెట్లను సందర్శించి రైతుల పంటలు కొనుగోలను పరిశీలించి రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఆయా మార్కెట్ చైర్మన్లు సిబ్బందితో మార్కెట్ వసతులపై చర్చించారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ సోమిడ్డి %శ్రీ%శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించే అన్ని పంటలకు శాస్త్రీయ పద్ధతిలో నిర్ణయించకపోవడం వల్ల దళారులు వ్యాపారులు కుమ్మక్కై అతి తక్కువ ధర కొనుగోలు చేస్తున్నారని దాంతో పెట్టిన పెట్టుబడి సైతం రాక రైతులు ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారని ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే మిర్చి పండించిన రైతులని ధరలు భారీగా పడిపోవడంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాని పరిస్థితులలో మిర్చి రైతులు ఆందోళనతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వరంగల్ ఎనుమాముల మార్కెట్లో సరైన మార్కెట్ ధర రావడంలేదని దోపిడీ ఎక్కువగా ఉన్నదని చాలామంది రైతులు ఖమ్మం మార్కెట్ రావడం ఆశ్చర్యం కలిగించిందన్నారు.కేసముద్రం మార్కెట్లో ఈనామ్ విధానంతో పంటల కొనుగోళ్లవల్ల రైతులకు మేలు జరుగుతుందని పాలకులు చెప్పినప్పటికీ ఆచరణలో అందుకు విరుద్ధంగా నడుస్తుంది అన్నారు.నూతన వ్యవసాయ మార్కెట్ విధానం అమలు అయితే ప్రభుత్వ మార్కెట్ సిస్టం దెబ్బతిని మార్కెట్ వ్యవస్థ పూర్తిగా కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలన్నా ఉత్పత్తి ఖర్చులు తగ్గాలన్న మార్కెట్లో కనీస వసతులు ఉండాలన్న రాజకీయాలకతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.రైతాంగ సమస్యలపై ఉద్యమ కార్యచరణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ సందర్శన బృందంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఓదేల రాజన్న ,శ్రీనివాస్ ,లింగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 21(తరంగాలు) ఖమ్మం :** కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఈ.లోకేశ్,అదేవిధంగా అనారోగ్యంతో మరణించిన

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు



**కేసముద్రం, ఫిబ్రవరి 21, (తరంగాలు)** అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ హెచ్చరించారు .శుక్రవారం కేసముద్రం ఎమ్మార్వో దామోదర్ తో ఉప్పరపల్లి గ్రామ శివారులో వట్టే వాగును సందర్శించి, వాగు దగ్గర గల ఇసుక డంపులను స్వాదీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకోబడును అని తెలిపారు.

# నాబార్డ్ ఉన్నత స్థాయి కమిటీ సమావేశం

**పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**







**హైదరాబాద్,21ఫిబ్రవరి, తరంగాలు :** హైదరాబాద్ నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ఆద్వర్యంలో నిర్వహించిన ఉన్నత స్థాయి కమిటీ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి (ప్రిన్సిపాల్ సెక్రటరీ) వ్యవసాయ సహకార శాఖ ఎమ్.రఘునందన్ రావుతో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ధరణి పోర్టల్ సమస్యలపై,జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పని తీరుపై,బలహీనంగా ఉన్న బ్యాంకుల పురోగతిపై, సహకార క్రెడిట్ సంస్థల ఆర్థిక స్థితి మరియు అభివృద్ధిపై సహకార సంస్థల బలోపేతంపై,వ్యవసాయ రుణాలపై, పాక్స్ లను మల్టి సర్వీస్ సెంటర్ లుగా మార్చడంపై వారు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్సిఎస్ లు సురేంద్ర మోహన్, శ్రీనివాస రావు,నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్,టీజీ క్యాబ్ సిజిఎం జ్యోతి,టీజీ క్యాబ్ ఎండీ గోపి(ఐఏఎస్) ఆర్బీఐ డిజీఎం ప్రభుతి సమల్ మరియు నాబార్డ్,టీజీ క్యాబ్,ఆర్బీఐ అధికారులు పాల్గొన్నారు.

# వివిధ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ శుక్రవారం రోజు వివిధ ప్రాంతాల్లోని వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ బాధ్యత సరిగా నిర్వర్తించకుంటే కఠిన చర్యలు తప్పవు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్



**ఇనుగుర్తి,ఫిబ్రవరి 21, (తరంగాలు)**
ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి మురళీధర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా డిఎం హెచ్ ఓ ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో తిరిగి పరిశీలించారు.రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే వైద్య సిబ్బంది కి పలు సూచనలు చేశారు.పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వార్డుల నిర్వహణ సరిగా ఉండాలని అన్నారు.అలాగే సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు.రోగులకు సరైన వైద్యం అందేలా సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఆసుపత్రిలో సానిటేషన్ సరిగా నిర్వర్తించాలని సూచించారు. వైద్య సిబ్బంది సకాలంలో ఆరోగ్య కేంద్రానికి రావాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.సమయపాలన పాటించని అధికారులు, సిబ్బంది లపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## చిట్యాల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**తరంగాలు ప్రతినిధి /భూపాలపల్లి**
భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక అయ్యారు.గౌరవ అధ్యక్షులు గా కొత్తపెల్లి రామచంద్రమూర్తి.(ప్రజాతంత్ర), అధ్యక్షుని గా కాట్రైవుల ఐలయ్య(ప్రజా పక్షం), ఉపాధ్యక్షునిగా పుల్ల రవి తేజ(ఆర్ బి న్యూస్),ప్రధాన కార్యదర్శిగా కట్కూరి రమేష్(ఎస్ ఎస్ సి ఛానల్),సహాయ కార్యదర్శిగా బోళ్ల రాజేందర్(ప్రజా జ్యోతి),ప్రచార కార్యదర్శిగా కట్కూరి శ్రీనివాస్ (నేటి ధాత్రి),కోశాధికారి గా శృంగారపు రంగాచారి(వరంగల్ వాయిస్),ముఖ్య సలహాదారు గా చింతల రమేష్,కార్యవర్గ సభ్యులుగా వెల్దండి సత్యనారాయణ(నవ తెలంగాణ),చింతల రాజశేఖర్(విజయ క్రాంతి),గుర్రపు రాజమొగిలి(పీపుల్స్ డైరి),బుర్ర రమేష్ గౌడ్(మీ వార్త),మోకిడి సతీష్(ప్రజా సాక్షి),సరిగొమ్ముల రాజేందర్(నేటి ప్రజావాణి),మడిపడిగే సంపత్ కుమార్(తెలంగాణ కిరణం) లు ఎన్నికైనారు.కాగా చిట్యాల మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు,అధికారులు నూతనంగా ఎన్నికైన కమిటీకి సహకరించాలని వారు కోరారు..

## వివిధ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 21(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా తాజా మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఎల్మినేటి సందీప్ రెడ్డి శుక్రవారం రోజు వివిధ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఘట్కేసర్ రాక్ ఎంక్లేవ్లో మోటకొండూర్ మండలం అమ్మనబోలు గ్రామం వాస్తవ్యులు సాయిరెడ్డి మహేందర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం బీబీనగర్ మండలం వెంకిర్యాల లక్ష్మీ గార్డెన్స్లో వలిగొండ మండలం సంగెం గ్రామం వాస్తవ్యులు భీమనబోయిన ముసిలెయ్య యాదవ్ కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో తాజామాజీ ఎంపిపి సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సేవా సంతులాల్ 286వ జయంతి వేడుకలు

**-వేడుకల్లో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 21(తరంగాలు) ఖమ్మం :**
వైరా నియోజకవర్గం ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అమ్మపాలెం&రాజ్యాతండా గ్రామ పరిధిలో గల సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను రంగ రంగ వైభవంగా నిర్వహించారు .ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్,చేతుల మీదుగా,భోగ్ బండరో జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ఆరాధ్య దైవంగా పేరు గాంచినటువంటి సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి గిరిజన తండలలో నిర్వహించాలని మాట్లాడారు.జయంతి నాడు ఇప్పటికే సెలవు దినంగా ప్రకటించిన వేళ సేవాలాల్ దేవాలయం ఎక్కడ ఎక్కడ నిర్మిస్తున్నారో ప్రభుత్వం నుంచి సహాయ సౌకర్యాలు అదే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు.గుడికి కావలసినటువంటి సౌకర్యాల్ని అందచేస్తామని అదేవిధంగా శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి గిరిజన తండాలో వైరా నియోజవర్గం ప్రజలు ఇంత అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నందుకు సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమని వారి చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది,ఈ యొక్క కార్యక్రమనికి జిల్లా,మండల అధ్యక్షులు, సేవాలాల్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, మాతృమూర్తులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు. సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి చైర్మన్ కమిటీ సభ్యులు మోతియా,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా నాయకులు,జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్,వైరా నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు వడ్డే నారాయణ రావు,చీఫ్ గెస్ట్ ప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత కే రాంబాబు,ఖమ్మం జిల్లా మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ గాలిబీ పాషా,షేక్ లాల్ సైదులు,షేక్ అన్వర్ పాషా,నాగ సైదులు,కొనిజర్ల మాజీ గ్రామ సర్పంచ్ సూరంపల్లి రామారావు,వైరా నియోజకవర్గ సిపిఎం నాయకులు భూక్య వీరభద్రం,వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, తనికెళ్ల గ్రామ మాజీ ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు,మండల వైస్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్,మాజీ ఎంపీటీసీ దంపతులు కృష్ణ అనూష,రాజ్య తండా మాజీ సర్పంచ్ మూడు సురేష్,ఉమ్మడి అమ్మపాలెం గ్రామ ఉపసర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు,వి సీతారాములు,వి అనిల్, జి.భరత్,బి కృష్ణ, వార్డ్ మెంబర్ బి బొజ్జ,తదితరులు ప్రముఖులు గ్రామ ప్రజలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టండి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**-వర్ధన్నపేట ఎస్సారెస్పీ ప్రధాన కాలువను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**



**వర్ధన్నపేట,21 ఫిబ్రవరి,తరంగాలు :**
సాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపటట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట ఎస్సారెస్పీ ప్రధాన కాలువను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో నీటి లభ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ద్వారా వర్ధన్నపేట,రాయపర్తి మండలాల్లోని రావూరు,ధూప తండా,కల్లెడ పర్వతగిరి తదితర గ్రామాలలోని నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటూ రైతుల పంటలు నీటి సరఫరా చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,ఇరిగేషన్ ఇంజనీర్ శంకర్ చౌహాన్ డి ఈలు కిరణ్ కుమార్,ఎన్ రాజు ఏఈలు తదితరులు ఉన్నారు.

# పశు వైద్యశాలల్లో మందులు అందుబాటులో ఉంచాలి

**-మేతకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే ధానా సరఫర చేయాలి**
**-జి ఎం పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ డిమాండ్**



**తరంగాలు ప్రతినిధి/కరీంనగర్**
గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జీ ఎం పి ఎస్) కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఉన్నటువంటి గొర్రెలు, మేకలకు మేతకు సంబంధించి తీవ్ర ఇబ్బందులు ఎదురు అతున్నాయని వాటి పోషణ భారంగా మారిందని మేత వనరులు కోసం దూర ప్రాంతాలకు వలస వెల్లవలసిన పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు.ప్రభుత్వం వారు గొర్లకాపరుల సమస్యను దృష్టి పెట్టుకొని జీవాలకు సంబంధించిన ధానా ను ఉచితంగా సరఫరా చేయాలని వరి కోతలు ముగిసే వరకు జీవాలకు ధాన అందించాలని పశు సంవర్ధక శాఖ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగు నిర్ణయం తీసుకొని వలస గొర్ల కాపరులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని పంటకు పనికి రాని ప్రభుత్వ భూములను గొర్రెలు,మేకల మేతకు సొసైటీ లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పశువులకు నీటి కొరత ఏర్పడకుండా చూడాలని అన్నారు.పశు వైద్య శాలల్లో మందులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత రెండు సంవత్సరాలుగా నట్టల నివారణ మందులు ఎందుకు ఇవ్వడం లేదో అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బయట నుండి మందులు కొనలేక అనేక గొర్రెలు చనిపోయి గొర్ల కాపురాలు తీవ్ర ఆర్థికంగా నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకదారుల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.లేనియెడల భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని కాల్వ సురేష్ యాదవ్ అన్నారు.

# మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన

-పవార్‌కు చేయి అందించి..మంచినీళ్లు ఇచ్చిన మోదీ




**న్యూఢిల్లీ, తరంగాలు):**
దేశ రాజధాని దిల్లీలో జరుగుతున్న 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన జరిగింది. విజ్ఞాన్ భవన్ వేదికగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నడుమ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి మోదీ సాయం చేయడంతో పాటు, తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి పవార్‌కు అందించారు. దీంతో అక్కడున్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. మరాఠీ భాషకు కొన్ని నెలల క్రితం కేంద్రం శాస్త్రీయ భాష హోదా కల్పించింది. ఈ నేపథ్యంలో దాదాపు 71 ఏళ్ల తర్వాత దిల్లీ వేదికగా రెండోసారి ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ దిల్లీలో మరాఠా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శరద్ పవార్.. మోదీని ప్రశంసించారు. కార్యక్రమానికి ఆహ్వానించినప్పుడు వెంటనే కాదనకుండా అంగీకరించారని తెలిపారు. మరాఠీకి ఉన్నత భాష హోదా ఇవ్వడంలో ప్రధాని మోదీ పాత్ర కీలకం అంటూ కొనియాడారు. తన ప్రసంగం ముగించుకుని వచ్చి కుర్చీలో కూర్చొనే క్రమంలో ఈ అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది.

## కొమరమ్మ భౌతిక దేహానికి పాక్స్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా నివాళి



**వర్ధన్నపేట,21ఫిబ్రవరి, తరంగాలు**
వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బీసుపాక కొమరమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న పాక్స్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, కొమరమ్మ భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, మల్లేష్,రాములు,వెంకన్న,జన్ను వినోద్ తదితరులు ఉన్నారు.

## సుందర్ రాజ్ యాదవ్ గెలుపు కోసం బీసీ సంఘం నాయకుల ప్రచారం



**మిర్యాలగూడ ఆర్సీ, 21ఫిబ్రవరి, తరంగాలు:**
మిర్యాలగూడ పట్టణం బీసీ భవనంలో సుందర్ రాజ్ యాదవ్ ఎమ్మెల్సీ అభ్యర్థి, గెలుపును ఆకాంక్షిస్తూ బీసీ సంఘం తరపున ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చీర పంకజ్ యాదవ్,చేగొండి మురళీ యాదవ్, చింతలచెరువు లింగయ్య, జయరాజు,సురేష్ యాదవ్, కేపీ రాజు నాగేశ్వరావు యాదవ్, కోటేష్ యాదవ్, లింగయ్య, క్రాంతి,బిక్షం తదితరులు పాల్గొన్నారు.


## సీఐ హతిరామ్ నాయక్ చేతితో నాడు నాటిన వాటర్ ఆపిల్ మొక్కకు సంరక్షణ చేసిన వన ప్రేమికుడు



**నెక్కొండ ఫిబ్రవరి 21( తరంగాలు): నెక్కొండ**
అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం పురస్కరించుకొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నెక్కొండ పోలీస్ స్టేషన్లో సీఐ హతి రామ్ నాయక్ చే నాడు నాటిన వాటర్ ఆపిల్ మొక్కకు సంరక్షణ చేసి నీళ్ళు పోయడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ అడుగుతే అన్నం పెట్టేది కన్నతల్లి అన్నీ తానై అండగా ఉండేది చెట్టు తల్లి ఈ మొక్క ఫల వృక్షం కావాలని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలని భగవంతుని వేడుకున్నారు. భాష ఏదైనా భావం ఒక్కటే మన మాతృభాషను గౌరవిద్దాం అని వన ప్రేమికుడు సమ్మయ్య తెలుగు వారందరికీ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోటీ నుంచి తప్పుకున్న బీఆర్ఎస్

-జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం



**హైదరాబాద్, తరంగాలు):**
జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు.గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా....అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించు కున్నారు. ఃూగా.. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

# ట్రంప్ ఆరోపణలపై కూపీ లాగుతున్న ప్రభుత్వం

-ఎన్నికల ఖర్చు వ్యవహారంపై దృష్టి సారించిన అధికారులు




**న్యూఢిల్లీ తరంగాలు**
భారత్‌లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ రూ.182 కోట్ల నిధులను కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారయి. దీనిపై ప్రభుత్వం కూపీ లాగే పనిలో పడింది. ఈ వ్యవహారంపై తాజాగా భారత ప్రభుత్వం స్పందించింది. ఓటింగ్‌ను పెంచడం ద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు యూఎస్ఎయిడ్ ప్రయత్నించిందనే వార్తలు తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయని పేర్కొంది. దీనిపై సంబంధిత విభాగాలు దృష్టి సారించాయని వెల్లడించింది. యూఎస్ కార్యకలాపాలు, నిధులకు సంబంధించి అమెరికా ప్రభుత్వ యంత్రాంగం వెల్లడించిన సమాచారాన్ని చూశాం. అవి తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం ఆందోళనలకు దారితీశాయి. ఈ దశలో దీనిపై బహిరంగంగా మాట్లాడటం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం వచ్చిన తర్వాతే దీనిపై మరిన్ని వివరాలు వెల్లడిస్తాం‘ అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు.ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత వివిధ దేశాలకు అమెరికా చేసే సాయంపై పునఃసమీక్ష చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా యూఎస్ఎ యిడ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలో భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు యూఎస్ఎయిడ్ ఖర్చు చేసిందనే విషయాన్ని డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఆ దేశంలో మరెవర్నో గెలిపించేందుకు వారు (బైడెన్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ప్రయత్నించినట్లు అర్థమవుతోందన్న ఆయన.. ఈ విషయాన్ని భారత్‌కు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు.

# రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని కలిసిన ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



**న్యూఢిల్లీ, తరంగాలు):**
ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకురాలు రేఖా గుప్తా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ మధ్యాహ్నం ఆమె రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ను కలిశారు.ముందుగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన సీఎం రేఖా గుప్తా.. అక్కడ ద్రౌపదీ ముర్మును మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌లో ఉపరాష్ట్రపతి ధన్‌ఖర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరితోనూ సీఎం ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి కార్యాలయాలు ఎక్స్ వేదికగా పోస్టు చేశాయి. కాగా, ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా గురువారం మధ్యాహ్నం ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. రామ్‌లీలా మైదానంలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. మంత్రులుగా పర్వేశ్ వర్మ, కపిల్ మిశ్రా, మన్‌జీందర్ సింగ్ సిర్సా, ఆశిష్ సూద్, రవిందర్ ఇంద్రాజ్ సింగ్, పంకజ్ సింగ్ సైతం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సచివాలయంలో రేఖా గుప్తా సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం మొదటి మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఇందులో నిర్ణయం తీసుకున్నారు. కాగా, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తయ్యింది. ఆర్థిక, రెవెన్యూ శాఖలను సీఎం రేఖా గుప్తా తన వద్ద ఉంచుకున్నారు.

# హరీశ్ రావును ఇరికించాలని చూస్తున్నారు: ఆర్ఎస్పీ



**హైదరాబాద్: తరంగాలు):**
తెలంగాణలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావుపై కక్షగట్టి నేర చరిత్ర ఉన్న చక్రధర్ అనే వ్యక్తితో పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసు పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని% కరోనా సమయంలో ఆరోగ్య మంత్రిగా ఎన్నో సేవలు అందించారని చెప్పారు. ఏదో ఒకటి చేసి హరీశ్ ను ఇరికించాలని చూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ




# హరిహర వీరమల్లు నుంచి కొల్లగొట్టినాదిరో..పాట

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్‌తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ , రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు.ఏ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఏ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఎ÷-లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.

# హెబ్బా.. రెడ్ డ్రెస్‌లో ఏముంది అబ్బా!




అడోరకం ఈడోరకం, ఎక్కడికిపోతావు చిన్నవాడ, మిస్టర్, అంధగాడు, ఏంజెల్, 24 ముద్దులు, భీష్మ, ఓరేయ్ బుజ్జిగా,ఓదెల రైల్వే స్టేషన్, అలా నిన్ను చేరి ధూమ్ ధామ్ వంటి చాలా సినిమాల్లో నటించింది. ఇక కుమారి 21 ఎఫ్ సినిమా తర్వాత ఈ అమ్మడు మళ్లీ అంత ఫేమ్ సంపాదించుకుంది అంటే, ఓదెలా మూవీతోనే. ఈ సినిమాలో ఈ బ్యూటీ తన అందం,నటనతో అందరినీ ఆకట్టుకుంది.అయితే అందం, అభినయం ఉన్నా ఈ బ్యూటీకి మాత్రం ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదనే చెప్పాలి. చాలా సినిమాల్లో నటించి మెప్పించినప్పటికీ, స్టార్ హీరోల సినిమాల్లో మాత్రం ఛాన్స్ దక్కించుకోలేకపోయింది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం తన లేటెస్ట్ ఫొటో షూట్‌తో కుర్రకారును ఆకట్టుకుంటుంది. రెండ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఈ ఫొటోస్ చూసిన కుర్రకారు, రెడ్ డ్రెస్‌లో సూపర్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ బ్యూటీ ప్రస్తుతం ఆద్య, ఓదేలా2 సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు సమాచారం.



# బార్బీ డాల్‌లా మెరిసిన ముద్దుగుమ్మ..

## -దిల్ రుబా రుక్సార్ లేటెస్ట్ పిక్స్

టాలీవుడ్ లో ఈమధ్య కాలంలో కుర్ర హీరోయిన్స్ తమ అందచందాలతో ఆకట్టుకుంటున్నారు. అలాంటి వారిలో రుక్సార్ ధిల్లన్ ఒకరు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన కృష్ణార్జున యుద్ధం సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అందాల భామ. ఈ సినిమాలో నటనతోనూ ఆకట్టుకుంది. ఈ సినిమాలో అందం అభినయంతో ఆకట్టుకున్న ఈ వయ్యారి భామ. కృష్ణార్జున యుద్ధం సినిమాకంటే ముందు ఆకతాయి అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత శిరీష్ హీరోగా నటించిన ఏబీసీడీ సినిమాలో నటించి మెప్పించింది రుక్సార్ ధిల్లన్.మొన్నామధ్య విశ్వక్ సేన్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. అశోకవనంలో అర్జున కల్యాణం సినిమాతో హిట్ అందుకుంది. ఆతర్వాత స్పార్క్ సినిమాలో నటించి మెప్పించింది ఈ అందాల భామ. అయితే ఈ చిన్నది సాలిడ్ హిట్ మాత్రం అందుకోలేక పోయింది. దాంతో పాటు ఇప్పుడు ఈ బ్యూటీకి అవకాశాలు కూడా తగ్గిపోయాయి. దాంతో సినిమాల పరంగా ఈ చిన్నది ఎక్కడ కనిపించడం లేదు అని అందరూ అనుకునే సమయంలో కిరణ్ అబ్బవరంతో జోడీ కట్టింది. దిల్ రుబా అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిన్నది. కాగా సోషల్ మీడియాలో మాత్రం తన అందాలతో దుమారం రేపుతోంది.రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తోంది. తాజాగా ఈ అమ్మడు కొన్ని ఫోటోలు వదిలింది. ఆ ఫోటోలు ఇప్పుడు కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చుతున్నాయి. అలాగే క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.




# ఓటీటీలోకి వచ్చేసిన 'డాకు మహారాజ్'..

అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'డాకు మహారాజ్' ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహించగా.. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలుగా నటించారు. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. విద్యావేత్త, ఓ పెద్ద స్కూల్‌కి అధినేత అయిన కృష్ణమూర్తి(సచిన్ ఖేడ్కర్)కి ఓ కాఫీ ఎస్టేట్ ఉంటుంది. దాన్ని స్థానిక ఎమ్మెల్యే త్రిమూర్తులు(రవి కిషన్) లీజుకు తీసుకుంటాడు. అయితే.. అక్కడ తోటను పండించకుండా వన్యప్రాణులను చంపి వాటి శరీరాలతో వ్యాపారం చేస్తుంటాడు. ఈ విషయం తెలిసిన కృష్ణమూర్తి పోలీసులను ఆశ్రయిస్తాడు. త్రిమూర్తులుపై కేసు పెడతాడు. దాంతో కృష్ణమూర్తిపై పగబట్టిన త్రిమూర్తులు.. కృష్ణమూర్తి మనవరాలు వైష్ణవికి ప్రాణహాని తలపెడతాడు. కృష్ణమూర్తి ఇంట్లో పనిచేస్తున్న ఓ వ్యక్తి(మకరంద్ దేశ్‌పాండే) ఆ విషయాన్ని పసిగట్టి వెంటనే.. చంబల్‌లోని మోస్ట్ వాంటెడ్ 'డాకు మహారాజ్'(బాలకృష్ణ)కు కబురు పంపుతాడు. నానాజీ పేరుతో డాకు మహారాజ్ ఆ ఇంట్లో డ్రైవర్‌గా చేరతాడు. అసలు ఈ 'డాకు మహారాజ్' ఎవరు? వైష్ణవి పాపకు డాకు మహారాజ్‌కు ఉన్న సంబంధం ఏంటి? ఈ కథతో బల్వంత్ ఠాకూర్(బాబీ డియోల్), నందిని(శ్రద్ధా శ్రీనాథ్)కి సంబంధ ఏంటి? అసలు ఆ ఇంట్లోకి నానాజీగా డాకు మహారాజ్ రావాల్సిన అవసరం ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**